


"ఏడుకొండలవాడా! వెంకటరమణా గోవిందా! గోవిందా" అనుకుంటూ తిన్నగా తిరుపతిచేరి ఏకాఏకిని ఆ ఊళ్లోనే ఉంటున్న మా సోందేవమ్మత్తగారింటి కెళ్లాను

బొత్తిగా తలమాసినవాడిలా ఉన్న నన్ను చూసి 'పరీక్ష క్షవరంకాకుండా కాపాడినందుకు స్వామిసమక్షంలో మున్నగా (అంటే దూరపు కొండలా) క్షవరం చేయించుకోడానికి వచ్చి ఉంటాడు.' అనుకున్నారు మా సోందేవమ్మత్త అండ్ ఫామిలీ

కక్కు వచ్చినా, కల్యాణం వచ్చినా ఆగదన్నారు పెద్దలు క్షవరకల్యాణం విషయం కూడా అంతేనేమో!! 'కళ్యాణకట్ట' నేను వెళ్లేసరికి చాలా హడావుడిగా ఉంది. భక్తులంతా వరుసగా కూర్చుని 'గుండ్లు' చేయించుకుంటూంటే చూడ ముచ్చట వేసింది నామట్టుకు నాకు గడ్డం మీసాలతో బూచాళ్లల్లా వచ్చినవా ళ్లందరూ 'సానపట్టిన వజ్రాల్లాటి' గుళ్లతో మెరుస్తూ వెళ్లిపోతున్నారు.

"ఆహా!" అని ఆనందతన్మయుణ్ణి అవుదామనుకునే లోపులో "ఏంది స్వామీ! అలా దిక్కులు చూస్తావుండావ్?" అని నన్ను లాక్కెళ్లి బలవంతాన కూర్చోపెట్టి గుండు గీసెయ్యడం మొదలుపెట్టాడు బీజపూర్ సుల్తాను ఉన్న ఒకానొక "మంగలిమంత్రి"

నాకు చెడ్డ సిగ్గేసింది గుండు గీయించుకుంటుంటే తాళికట్టించుకునే పెళ్లికూతురిలా సిగ్గుతో తలొంచేసుకున్నాను (అసలు ఆమాట కొస్తే ఈ రోజుల్లో పెళ్లికూతుళ్లు కూడా వాలా వంచుకోరు అయినా మహామహావాళ్లే మంగలి ముందు తలవంచాలిగా అని సరిపెట్టుకున్నా)

గుండు గీయడానికి ఆట్టేసేపు పట్టకపోయినా ఆ కాస్సేపే విశ్శబ్దంగా కూర్చోలేక,

"నువ్వు రోజుకి ఎన్ని గుళ్లు గీస్తావూ!!?" తల వంచుకునే అడిగాను.

"ఎంత లేదన్నా మామూలురోజుల్లో రెండు, మూడు డజన్లు గీస్తాను"

"ఏమిటి!? దీనికి మామూలురోజులూ — ప్రత్యేకరోజులూ ఉంటాయేమిటి?"

"ఉంటాయండి. పరీక్ష రిజల్ట్సు వచ్చేరోజులు చూడాలి .... ఇసుకవేస్తే రాలరు జనం. తండోప తండాలు కదండీ ...."

ఇంకా ఏదో అడుగుతుంటే 'పూర్తయ్యింది' అన్నాడు.

చెయ్యి అనుకోకుండా నెత్తిమీదకు వెళ్లింది ... 'సొగసైన క్రాపు పోయిందని' తెలుసుకోడానికి క్షణంలో సగంసమయం పట్టలేదు

"నీటిబొట్టు ఆగదంటే నమ్మండి" అన్నాడు మంగలి

అదెంత నిజమో నని ఓ రెండు నీటిబొట్లు 'గుండు మీద వేయించాను అవి జారటంమా శెలా ఉన్నా పుండుమీద కారం జల్లినంత మంట పుట్టింది 'బాధ భరించలేక 'అమ్మో' అన్నాను.

'నేను నయమండి మిగతావాళ్లయితే చిత్రి పట్టేద్దురూ . నల భై ఏళ్ల సర్వీసు" అన్నాడు.

రోజుకు రెండు డజన్ల చొప్పున నలభై ఏళ్లకు ఎన్ని గుళ్లు! గీశాడో!?

నిజమేనేమో! మరి అనుకుంటూ మరోసారి నా గుండును తనివితీరా చేత్తో రాసుకుంటూంటే వెనుకనుంచి ఎవరో "సాక్షాత్తూ కుమారస్వామిలా ఉన్నాడు" అనుకుంటున్నారు. (కుమారస్వామికి గుండు అవునా, కాదా అని ఆలోచించాలండి ... మరి)

'నున్నటి గుండు' చూస్తే ఎవడికైనా సరి ఒక్కసారి చెయ్యివెయ్యాలనిపిస్తుంది. (వెనుకటికి ఒకరు ( గుండాయన ) ఎవరో మరొకర్ని అడిగారుట. "నీ తీరని కోరిక ఏమిటి!?' అని అంటే రెండో ఆసామీ జవాబిచ్చాడుట. 'మీలాటివాళ్ళ నున్నటి గుండుమీద 'ఐస్'మీద జారినట్టుగా జారాలనిపిస్తుంది' అని). సరసులు సంగీత పాఠకులైతే 'రామకీర్తన' పాడిస్తే!? అన్పిస్తుంది గుండు చూడగానే

ఇంటికి రాగానే (కొండదిగి) సోందేవమ్మత్త నా గుండు . 'చలిమిడి' ముద్దలా ఉంది' అంది అంతవరకూ 'నా గుండు తడిమిచూసుకున్నానే కాని— ఆ గుండు సౌందర్యాన్ని సరిగా తిలకించేభాగ్యం నాకు అప్పటివరకూ కలుగలేదేమో ఎదురుగా కనుపించిన నిలువుటద్దంముందర నిలుచున్నాను

గుండుకి కొంచెం నూనెతడి తగిలింది కాబోలు ... చుట్టుపక్కల్నించి సూర్యకాంతి కిరణాలు 'గుండు'మీద పడి ప్రతిఫలిస్తుంటే ప్రకృతిసౌందర్యం ● ● లా నా గుండుమీదే ఉందేమో ! అనిపించింది. (దగ్గరగా ఎవ్వరైనా వచ్చి నా గుండువైపు చూస్తే తప్పకుండా వారి ప్రతిబింబం కన్పిస్తుంది – అనుకున్నాను )

బాబిగాడు "బోడిగుండు బొబ్బాసి గుండు" అని లోలోపలే అనుకున్నాడు బొబ్బాసి గుండేమిటి!? గాడిద గుడ్డు

అంత అందమైన గుండుని ఎండవానలకు వదిలేస్తే దాని సొగసు తగ్గిపోతుంది కదూ !! అందుకని దానికి తగిన 'గుండురక్ష' ఏదైనా కొనడానికి బజారుకి బయలుదేరాను.

స్వరాజ్యం సంపాదించిన రాజ్యంలా తలయొక్క ఉపరితలం స్వేచ్ఛావాయువులు పీలుస్తోంది. రోడ్డుమీద నడుస్తూంటే మనస్సు పరిపరివిధాల పోయింది రకరకాలైన ఆలోచనలు ప్రారంభమయ్యాయి

"అందులో జుట్టు లేకపోతే కాళ్ళూ పట్టుకునే వాళ్ళుకూడా మనల్ని ఏమీ చెయ్యలేరు. ఎందుకంటె మనకి గుండు కాబట్టి. మన పిలక వాడి చేతులో ఉంటే' అనే భయం అసలే లేదు. అసలు 'పిలక' అనేది భూగోళపరిశీలకుల దృష్టిలో ఏ చెట్టూ లేని ఎడారిలో ఆముదం చెట్టులాంటిది ... మొన్నమొన్నటిదాకా ఉపనయనం చేయించుకున్నవాళ్ళకి ఈ పిలకబాధ తప్పేదికాదు అయినా ఒక పిలక అయితే ఫరవాలేదు ఒకడిచేతిలోనే ఉంటుంది. పంచ శిఖలూ అయిదుగురి చేతుల్లో పడితే 'ద్రౌపది' లాగ బాధ పడవలసి వస్తుంది.


మరీ పూర్వకాలంలో 'పతి' ని కోల్పోయిన 'సతి' ఈ బాధ భరించలేకనే కాబోలు 'సహగమనం' చేసేదట

రానురాను "ప్రజలు గుండువిలువ గుర్తించారు ఐకమత్యంతో పోనుపోను ఇంకా గుర్తిస్తారు. దేశం అభివృద్ధిలోకి వస్తుందని అభిజ్ఞవర్గాలవారు అనుకుంటున్నారు" అని ఆయు

—58వ పేజీ చూడండి

## కొత్తశీర్షిక: ఇదీవరస—1

సుందర్



## చవనామృతము (Elixir-De-Chavana)

అందరూ వాడదగిన టానిక్కు




బాలరక్ష

పిల్లల ఆరోగ్యమునకు.

కోరువారికి సూచీ పత్రములు పంపుదుము.

స్టాకిస్టులు కావలెను:

లక్ష్మీనారాయణ కంపెనీ,

కాకినాడ









## క్రొత్త పెద్ద డబ్బా
# కాల్గేట్ బేబీ పౌడరు

ఎక్కువ పౌడరు...
ఎక్కువ పొదుపు...
సులభంగా పెట్టగల
క్రొత్త మూత!




పసిపాప యొక్క
లేత చర్మమునకు
ఉపశమనము కలిగించును!


# గుండు కథ

9-వ పేజీ తరువాయి

నెవరో ఉద్ఘాటిస్తూ ఇలా అన్నారు—ఇంకా ఇలా అన్నారని ఇంకో ఆయనెవరో చెప్పారు.

"గండపెండేరాలు వేయించుకున్న గుండుకవులెందరో బ్రహ్మాండంలో ఉన్నా అందాన్ని అనందాన్నీ పిండి—గుండకొట్టి 'గుండు' లాగ చేసి సదరు 'గుండు' కి 'చందమామ' అని చక్కగా పేరెట్టుకుని తమ కావ్యాల్లో వర్ణించుకున్నారు. అటువంటి చంద్రుడిలోనైనా మచ్చలు ఉంటాయి గాని—సిసలైన గుండుమాత్రం వంకలేని నెలవంకలాగ ఉంటుంది.

అందుకనే కవి కుమారులు మన గుండుని కురీతో మిళాయించి ఉపమాలంకారం చేసేస్తారు.

కవిత్వం లాగానే కొంతమందికి గుండు కూడా సహజంగానే వస్తుంది. అటువంటి గుండుని 'బట్టతల' అంటారు. వాటిల్లో మళ్ళీ చాలా రకాలున్నాయి.

కొంతమందికి చూడముచ్చటగా 'వరండా' లాగ కొంచెం బట్టతల — అదైనా కేవలం లాంఛనప్రాయంగా ఉంటుంది.

మరికొందరిలో సుదురు ముదరి అంటువ్యాధిలాగ, లేకపోతే విజయనగర సామ్రాజ్యంలాగ విస్తరించి, సముద్రంలాగ లోపలికి చొచ్చుకుని పోతుంది.

కొందరికి "మండువా" లాగ తల మధ్యలో ఉంటుంది బట్టతల. అరుదుగా కొందరికి పాలరాతి కోటలాగ మధ్యలో 'నిగనిగలాడే గుండూ'—ప్రహరీ చుట్టూ కందకంలాగ ఓ వరుస వెంట్రుకలూ ఉంటాయి. అటువంటి బట్టతలలున్న వాళ్ళు శీతాకాలంలో పెళ్ళికి వెళ్ళినప్పుడు పన్నీరు జల్లితే చలివేస్తుంది.

ఎండాకాలంలో తామరాకుమీద నీటిబొట్లలాగ చెమట పడుతుంది. అసలు ఈ బట్టతలలు స్థిరాస్థుల్లాగ తాతముత్తాతల దగ్గర నుంచి సంప్రాప్తిస్తాయని జనన శాస్త్రజ్ఞులంటారు.

అందుకనే కాబోలు—పురాతన వస్తుసామగ్రి మీద అభిమానం కలవారికి మన గుండు కొత్తగా గిలాబా చేయించిన 'సాంచీ' స్థూపంలాగ అనిస్తుంది.

శాస్త్రజ్ఞులకి మటుకు కాంక్రీటు చేయించిన విమాన ఆశ్రయం జ్ఞాపకం వస్తుంది. జీవశాస్త్రజ్ఞులకి గుండుని చూస్తే రకరకాలైన గుడ్లూ, గుండెలూ జ్ఞాపకం వస్తాయి .... వాటికీ, వీరికీ అవినాభావ సంబంధం—అదీ సంగతి.

గుండుకి ఇంత ప్రత్యేకత ఉన్నా తిరుపతి వీధుల్లో మనల్ని అట్టే పట్టించుకోలేదు ఎవ్వరూ. ఎక్కడ చూసినా గుండూ, గుళ్ళూ, గోపురాలు. శతకోటి లింగాల్లో మనమూ ఓ బోడి లింగాలం ... అయితే మటుకు !? ఎవడిగుండు వాడికి ముద్దు (గిరీశంగారు చెప్పినట్లు 'సజీవ సాలగ్రామం' కదా.)

ఆలోచిస్తూ నడుస్తున్న నాకు గుండుతో స్నేహితు డొకడు ఎదురయ్యాడు, వీధి మళు

పుతో. అతి కష్టంమీద ఒకరినొకరు పోలిక పట్టు కున్నాం.

ఇద్దరం కలసి పోతుంటే "జోడు గుండ్ల పిస్తోలు—శా" అన్నారు వెనుకనించి ఎవరో .... వెనక్కు తిరిగి చూశాం.

"గుండు .... డు, ము, వు, లు ప్రథమా విభక్తి" అనేసి పారిపోయాడో హైస్కూలు విద్యార్థి.

'ఏదో చాలా కాలానికి కలిశాం కదా' అని కూల్ డ్రింకు తాగడానికి ప్రక్కనే ఉన్న డ్రింక్ షాపు లోకి వెళ్లాం. డ్రింక్ త్రాగుతూ తల ఎత్తే సరికి అన్నీ గుండ్లే .... చుట్టూ అద్దాలు .... ఎటు చూసినా నా గుండూ లేకపోతే మావాడి గుండూ .... ఎదురుగా చూశాను. పంపరపనస కాయల్లాంటి గుండుల పరంపర .... వెనకో అద్దం. ముందో అద్దం. పైకి చూస్తే అక్కడా గుండ్లే .... మాకు గాభరావేసి బయటికి వచ్చేశాం.

ఉన్నట్టుండి "ఏమి ఆలోచిస్తున్నావ్ ?" అనడిగాడు వాడు. "గుండు గురించి" అన్న నా జవాబుకి "ఇదొకటి కోతికి కొబ్బరికాయ దొరికి నట్లు" అన్నాడు. (అసలు నా గుండు చూస్తే ఆ గుండుకి అమాయ కాబోలు).

దగ్గర్లో ఉన్న కొట్టుకెళ్లి "ఇక్కడ టోపీలు..' అని అడగబోతూంటే ......

"మీకా సందేహం అక్కర్లేదు, దయచేయండి" అన్నాడు కొట్టువాడు

పైగా "మంచి పొకెట్టు దువ్వెన లున్నాయి ఇమ్మంటారా !?" అని వాడే అడిగాడు. నాకు అరికాలు మంట నడిగుండు కెక్కింది. (నడి నెత్తికి అనడానికి—అప్పుడు నాకున్నది గుండే కదా !)

"వెధవ్వేషాల్లెయ్యక టోపీలుంటే ఏడవ మన్నా"ను.

వాడు ఏడుస్తూనే ముందు నా 'గుండు' ఉపరి తలాన్ని పరిశీలించాడు. 'టేప్' తో చుట్టు కొలత చూసాడు. ఘనపరిమాణం లెఖ్ఖల్లో ఇంటి కప్పుకేసి చూస్తూ ఏదో మంత్రాలు చదువు తున్నట్లు మొహం పెట్టాడు. దూలాలు లెఖ్ఖ పెడుతున్నాడేమో ! అనుకున్నా.



"సైజు నెంబరు ఇరవై రెండు సరిపోతుంది" అన్నాడు చివరికి ఏదో సాధించినవాడిలా.

అక్కడితో ఊరుకోక టోపీ వెయ్యడం ప్రారంభించాడు.

'గాంధీ టోపీ పెట్టుకుంటే అచ్చు నెహ్రూ గారిలాగ ఉంటానట. నేతాజీ టోపీ పెట్టుకుంటే అచ్చు హిందీ సినిమా యాక్టర్లా ఉంటానట. ఈవెనింగ్ హేట్ పెట్టుకుంటే సాక్షాత్తూ మన్మ ధుడు యూరోపియన్ డ్రెస్సులో వచ్చినట్టుంటానట.'


ఇంకా ఏదో చెప్పబోతుంటే "గుండుతో ఉంటే హాలీవుడ్ స్టార్‌లాగా ఉంటా, అయినా ప్రమాదమే .... ఎవరూ పోలికపట్టలేరు ఏం చేస్తాం !?" అని కొట్లోంచి బయటికి వచ్చి అత్తయ్యగారింటికి వచ్చేసాను.

సేమియాపాయసం తాగి పొందేవమ్మత్త దగ్గర సెలవు తీసుకుని సామాన్లు పట్టుకుని తిరుగుప్రయాణానికి సత్రం దగ్గర కొచ్చాను.

అక్కడ ఒక అమాయకుడు వెర్రిగా నాకేసి (అంటే నా గుండుకేసి) చూడ్డం మొదలుపెట్టాడు 'పాపిశే సాపం నాలో ఏమైనా 'దలైలామా' పోలికలు కనిపిస్తున్నాయేమోలే' అనుకున్నాను.

దగ్గరగా వచ్చి చెయ్యెత్తుతున్నాడు.

ఇదేమిట్రా బాబూ ! కొడతా డేమిటి చెప్మా కొంపతీసి—



మొత్తానికి గుండు చూస్తే మొత్త బుద్ధి వేసిందేమో ? అనిపించింది.

తీరా చూస్తే చెయ్యెత్తి నమస్కరించాడు. 'ఎందుకు నమస్కరించావ్ ?' అని అడుగుతే బాగుండదని — అర్థంలేని నవ్వు ఓటి నవ్వి ఊరుకున్నాను.

"అయ్యా ! మిమ్మల్ని చూస్తే నమస్కరించ బుద్ధిపుట్టింది. నేను ఎన్నో గుండ్లు చూశాను కాని 'ఇంత విలువైన గుండు' ఎక్కడా చూడలేదండి అన్నాడు. తను మహా గుండుయొక్క నాణ్యం కట్టేవాడిలాగ.

రాజకుమారుడికి 'రాజశీవి' అబ్బినట్లు మనకి 'గుండు శీవి' అబ్బి నన్ను చూసి ఏ 'క్షవర కళ్యాణా నందస్వామి' అనుకున్నాడో అనుకున్నా.

అంతలో బస్సు వచ్చింది. లోపలికి ఎక్కి హాయిగా కూర్చుని గుండుమీద చెయ్యి వేసుకొని తడుముకుంటూ "బస్సు ఎప్పటికి కదుల్తుందో కదా ?" అని ఆలోచిస్తున్నా.

అంతలో ఓ పడుచు ఇల్లాలు వచ్చి వెనక నించి ఎడ పిల్లాడ్ని ఎత్తి కుదేసింది నా ప్రక్కనే. వంటాల్నో వదిలంగా నా వళ్లో వదిలేసి "జర గండి, అలా దిక్కులు చూస్తారేమిటి ?" అని నా మొహంవైపు చూసి ఆశ్చర్యపోయి నన్ను తోసి కూర్చున్న మనిషి అలాగే సిగ్గుపడిపోయింది.

ఆవిడ భర్తకాబోలు వచ్చి "అదేమిటే ! నీ అమాయకత్వంమండా" అంటూ నోరు తెరుచు కుని ఉండిపోయాడు.

ఆమాశి ఏమిటంటే ఆయనకీ గుండే !!! (నాకు మల్లే).

మొత్తానికి మరేం గొడవళ్లేకుండా సురక్షి తంగా ఇల్లు చేరుకున్నాను.

నన్ను చూడగానే "చచ్చి స్వర్గాన్ని ఉన్న బామ్మ గారు లాగూ చొక్కా వేసుకుని వస్తోందేమిటి చెప్మా !!!" అనుకున్నారుట నాన్నగారు.

నాన్నగారికి "నా గుండు" బామ్మగారిని స్మృత కి తెచ్చిందంటే అందులో అతిశయోక్తి ఏమీ లేదు. బామ్మగారి 'గుండు' చూసే యోగ్యత భాగ్యం లేకపోయినా అందరూ చెబుతూంటే విన్నాను. అసలు బామ్మగారి గుండే గుండుట.

ఆవిడ నెలకొకసారి, మామిడి చిగురులా మెరి సెత్తిన గుండుమీద మల్లెపందిరలాంటి తెల్ల వెంట్రుకల్ని, మంగలిని పిలిపించి అరగంటసేపు

## శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మను ష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మొదలు కోరిన 5 ప్రశ్నలకు వెంట నే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు2.

## ప్రకటన


పోస్టుద్వారా హోమియోపతి బోధించబడును. ఎం.డి.హెచ్. డిప్లొమా ఒసగబడును. మంచి లాభదాయకమైన వృత్తి ఇంగ్లీషులోమాత్రం వ్రాయండి.

**Hind Homoeopathic College,**
**Sonepat, (Delhi)**

## క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెం డర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెం డరు బొమ్మలను క్యాలెండరు మ్యాను ఫ్యాక్చర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.
మంచికమీషనుపై పనిచేయుటకుసమరు లైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

**AJANTA ARTCALENDAR Mfg.Co.**
*P. B. 255, MADRAS—1.*
or P. B 962, Calcutta-1.





# గుండు కథ

చేరమాడి ఐదు నిమిషాల్లో తీయించి చేత్తో తడిమి చూసుకుని సంతృప్తిచెందిన తరువాతే డబ్బిచ్చేదిట. (ఆయనే ఉంటే నువ్వు పావలా అడుగుదువా !?" అన్న జోకు మొట్టమొదట ఆవిడే వేసిందట.)

ఆ రోజుల్లో బామ్మగారి 'గుండు'ముందు అన్ని గుండ్లూ బలాదూరేనట. కాని ఆవిడ చాలా నిరాడంబరురాలు కాబట్టి గుండుకి మునుకు వేసేదట. అదీకాక పూర్వం మునుగు లేకపోతే రాత్రిళ్ళ హరికథల్లో చీకట్లో లింగభేదం తెల్పేది కాదుట

మునువు మునువుగా గుండు చేయించుకోడానికి మొహమాట పడినవాళ్ళ ముందు సగం గుండు చేయించుకుని మిగిలిన సగం జుట్టూ 'కొత్తిమీర కట్ట' లాగ ముడివేసుకునేవారుట. (అంతకు ముందు జన్మలో ఆడవాళ్ళయినవారు ఆ ముడిలో పువ్వులు కూడా పెట్టుకునేవారుట.)

శాంతక్క నవ్వుతూనే "తప్పు గుండు అన కూడదు" అని మళ్లీ వన్స్‌మోర్‌గా నవ్వింది. నాకేమో ఉడుకుమోత్తనం వచ్చింది.

"అమ్మా, మొన్న సినిమాలో ఈ గుండుగాడే కదే చాకు పట్టుకుని అందర్నీ ఏడిపించాడు ?" అని మళ్లీ మొదలెట్టింది పాప. (దానికి నన ఎక్కువ పోశారేమో చిన్నప్పుడు ?)

అర్జంటుగా ఏదో జ్ఞాపకం వచ్చినట్టు "ఫుట్ బాల్ మేచ్‌కి వెళ్లాలి" అని లేచాను పాప బాధ భరించలేక.

"నేనూ వస్తాను. తీసుకెళ్లవా !?" మారాం చేసింది అది.

తీసుకెళ్లనంటే ఇంకేమన్నా ఉందా ? చచ్చినట్లు 'సరే' అన్నాను (దారిలో అల్లరి చెయ్యనని ముందరే దానిచేత చెప్పించి).

మేం వెళ్లేసరికే చాలమంది జనం వచ్చి కూర్చున్నారు. మేచ్ మొదలయ్యింది. పాప అల్లరి కూడా మొదలయ్యింది




కొన్ని కొన్ని రోజుల తర్వాత ఇది పూర్తిగా "అవుటాఫ్ ఫేషన్ అయిపోయింది" ఎంతైనా గుండు అందం గుండుదే!!!! ఏమంటారూ!!!?

మర్నాడు స్వామివారి ప్రసాదం యివ్వడానికి శాంతక్కావాళ్ళింటికి వెళ్లాము. నన్ను చూడగానే నవ్వు ఆపుకుంటూ "ఏమిటి విశేషాలు?" అని అడిగింది.

"ఏం ఉన్నాయి ! ఇదే ఓ విశేషం" అన్నాను ఒకచేత్తో గుండు తడుముకుంటూ మరోచేత్తో అద్దం యిస్తూ.

అద్దాన్నీ—నా గుండునీ చూసిన పాప,

"అమ్మా రెండు గుండులు" అంది, అది అసలే పిసింద్రీపాటం. అది అలా అంటే నాకు మహా సిగ్గేసింది.

"తప్పు. తంబు మామయ్యని గుండు అనొచ్చా ?" అని శాంతక్క వెంటనే పాపని కోప్పడేసింది.

అది వింటేగా ? మిరపకాయ నరుకు.

"తంబు మామయ్యకాదు. గుండు మామయ్య" అంది తప్పట్లు కొడుతూ.

"గుండుమామయ్యోయ్" అంది గట్టిగా. జనం అంతా నావైపు చూశారు. అవలీగుం... నా కదోలా అనిపించింది. అందులోనూ మా వెం... అంతా మా కాలేజీ అమ్మాయిలే కూర్చున్నారు

తను చేసే అల్లరికే అందరూ నవ్వుతున్నారు కదా అని "గుండు మామయ్యోయ్" అంది మళ్లీ గొప్పగా—గట్టిగా.

ఇదే సమయం అనుకుని నామీద పూర్వం కోపంగా ఉన్న అమ్మాయిలు కొందరు కష్టపడి చెమటోడ్చి మరీ నవ్వారు

నాకు నామోషీ అనిపించింది. "ఏమిటే ?" అని అడిగేశాను కోపంగా.

"ఇక్కడ చీమలున్నాయి" అని రెండో ప్రక్కకు వచ్చి కూర్చుంది.

ఈ లోపులో ఒక 'గోల్' అయింది.

ఉన్నట్టుండి "గుండు మామయ్యోయ్" అంది మళ్లీ.

ఇంక లాభంలేదు దీన్ని మంచితనంతోనే సాధించాలని అనుకుని మచ్చికచేసుకోడానికి వెంటనే చాక్‌లేట్ ఒకటిచ్చాను.

పాపం అది మంచిపిల్లే! అల్లరి చెయ్యకుండా చాక్‌లెట్ తింటోంది. మాచ్ మంచి పట్టులోకి వచ్చింది. "గోల్" అవ్వబోయి, మానెయ్యబోయి మళ్లీ అయిపోతుందేమో అనిపిస్తోంది. నా ప్రక్కన ఉన్న ఆయన తుమ్మనా వద్దా అని చాలాసేపు ఆలోచించి చివరకు 'గోల్' అయాక తుమ్ముదాం అని వాయిదా వేసుకున్నాడు.

"గుండు మామయ్యోయ్."

.... .... .... నా నోటంవట మాట లేదు.

బ్యాక్‌గ్రౌండ్‌లో నవ్వులు.

"చాక్‌లెట్ అయిపోయింది."

వెంటనే మరో చాక్‌లెట్ తీసి పాపనోట్లో పెట్టేశాను.

అంతలో "టప్ టప్" అని ఏమిటో చిన్న చిన్నవి నా గుండుమీద పడ్డట్టు నాకు అనుమానం వేసింది. వెనక్కి తిరిగిచూశాను. అందరూ మ్యాచ్ చూస్తున్నారు. మళ్లీ ఇటు తిరిగాను. ఇంకో మూడు, నాలుగు పడ్డాయి .... ఏమిటి! అని పక్కల్ని చూశాను కనుపించినవి బటాణీలు.

వెనక్కి తిరిగి చూశాను. మా పక్కింటి అమ్మాయి 'సురేఖ' కూడా వచ్చింది. మాచ్ మంచి హుషారుగా చూస్తున్నారు అందరూను. అదే గోలలో పాప 'గుండు మామయ్యోయ్' అంది. కాని ఎవరికి వినిపించలేదు. వెంటనే నా దగ్గరున్న చాక్లెట్లన్నీ ఇచ్చేశాను దాని బాధ పడలేక.

అంతలో మళ్లీ జలజల రాలాయి నా గుండు మీద బటాణీలు—(బటాణీలే ఇంత బాధ పెడుతున్నాయి. వడగళ్లవాన పడుతే? అమ్మో! అనుకున్నాను) వెనక్కి తిరిగి చూశాను. దొంగ దొరికిపోయింది. మా పక్కింటి అమ్మాయి నన్ను బటాణీతో కొట్టడానికి రెడీగా ఉంది. నన్ను చూడగానే ఎత్తినచేతిలో బటాణి ఏమీ తెలియనట్లు తినేసింది.

మళ్లీ మ్యాచ్ చూస్తున్నాను. బంతి ఆకాశంలోకి కొట్టేశా డెవడో. సరిగా కావాలని నామీద పడాలనే కొట్టాడేమో అనిపించింది. బంతి నా గుండుమీద పడుతుందేమోనని అనుమానంవచ్చి గబుక్కున రెండు చేతుల్తో గుండు కప్పేసుకుని ఒక్కసారిగా తల వంచేశాను. అయితే బంతి నావైపు రాలేదు. మా వెనుక కూర్చున్న కోమలాంగులు గొల్లున నవ్వారు. ఇంక అక్కడ కూర్చోలేక బయటకు వచ్చేశాను.

'గుండు' అంటే అందరికీ ఎందు కింత లోకువ అని నాకు ధర్మసందేహం వచ్చింది ఎందుకైనా మంచిదని అద్దంలో మరోమారు చూసుకున్నాను.

సినిమాల్లోలాగా అద్దంలో నా బదులు నా అంతరాత్మ కనుపించింది. నన్నుచూసి నవ్వింది. చిరాకేసి "యూ టూ బ్రూట్" అన్నాను భారంగా.

"నాయనా అందంగా ఉన్నా ననుకోవడం మానవుడి మొదటి పొరబాటు. దానికి తోడు అద్దాలు అబద్ధాలు చెబుతున్నాయి. పైపై మెరుగుల ప్రాపింగులు తీసేస్తే విగ్గుతీసిన సత్యం విగ్గు తెరినట్టు బయటపడుతుంది. హా! హా! .. ఇదీ నీ నిజస్వరూపం. అందానికి అర్థంలేదు. హి! హి!" నన్ను చూసి ఫక్కున నవ్వేసింది నా అంతరాత్మ.

అయినా నాకు నమ్మకం కుదరలేదు. అదీకాక అంతరాత్మమాట విన్నవాళ్లు ఎవరూ (నాకు తెలిసినంతవరకూ) బాగుపడలేదు. నిక్షేపంలాంటి 'నా గుండు' అందంగా లేదుట.

అసలు అందం అనేది లేదుట. ఏడిసింది అంతరాత్మ అనుకున్నాను. ఏమయినా గుండుమీదికి మళ్లింది నా ఆలోచన అసలు యీ దేవుడికి గుండుసరదా ఏమిటి చెప్మా!" అని సందేహం వచ్చింది. ఎంత ఆలోచించినా అంతు చిక్కలేదు.

ఒకవేళ భక్తుల "గుండుల" మీద జలతరంగిణిలా ఏదైనా వాయిద్యం వాయిస్తాడేమో అనుకున్నాను.

"ఏడిశావ్" అంది అంతవరకూ నిశ్శబ్దంగా ఉన్న అంతరాత్మ.

ఇంతకూ "గుండు" అనేది అందంగా ఉంటుందో ఉండదో తేల్చుకోలేక పోతున్నాను ఈ వెధవ అంతరాత్మతో!

ఏమైనా మీరే చెప్పండి—గుండు అందంగా ఉండదూ!!!?

★




## మంచి పుస్తకాలు


జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు :- ..... రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు ....... రూ 3-50
సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు ....... రూ 3-50
ఆర్థిక రహస్యాలు - వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ. 6-00
ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5-00
ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2-50
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు ఏలూరు, ఆంధ్ర

## మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును, ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును వెల రూ 1-75 అన్ని షాపుల్లో దొరుకును.

JANITA PRODUCTS, ELURU, A P




కీళ్ల వాతము వాపునొప్పులు కండర వాపులూ అలసట మూలంగా కలిగే బాధలకు, స్లోఅన్స్ లినిమెంట్ ఉపయోగించండి. స్లోఅన్స్ మీ నొప్పులను తక్షణం దూరంచేస్తుంది.

వార్నర్-లాంబర్ట్
ఫార్మస్యూటికల్ కంపెని
(మితబాధ్యతలతో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

TEL